<u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.11-04-2025** శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 09-04-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

1/1- ది.10-03-2025 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను

**మరియు**

ది.11-03-2025 మంగళవారం జరిగిన స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్యశాఖ నందు స్వచ్ఛత సర్వేక్షణ్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్లలో శానిటేషను పని నిర్వహణ నిమిత్తము 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతిపై నామినేషన్ ద్వారా రోజుకు రూ.400/- చెల్లించు పద్ధతి పై శ్రీమతి వై.రమాదేవి, కాంట్రాక్టర్ ద్వారా ఏడు రోజుల పాటు అనగా ది.04-01-2020 నుండి 10-01-2020 వరకు తీసుకొనుట జరిగినది. తదనుగుణముగా Rc.F1-101227/2020, dt.09-01-2020 ద్వారా వర్క్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగినది.

ఆ తదుపరి ఆఫీసు అవసరము దృష్ట్యా సదరు కాంట్రాక్టరు శ్రీమతి వై.రమాదేవి ద్వారా సదరు 150 పనివారలను మరియొక 21 రోజులపాటు అనగా ది.11-01-2020 నుండి 31-01-2020 వరకు కాంట్రాక్టు పద్ధతి కొనసాగించడం జరిగినది.మొత్తముగాసదరు కాంట్రాక్టర్ శ్రీమతి వై.రమాదేవి 28 రోజుల పాటు అనగా ది.04-01-2020 నుండి31-01-2020 వరకు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై సప్లై చేయుట జరిగినది.

కావున సదరు కాంట్రాక్టర్ శ్రీమతి వై.రమాదేవి గారికి ది.04-01-2020 నుండి 31-01-2020 వరకు మొత్తము 28 రోజుల పాటు 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతిపై స్వచ్ఛతా సర్వేక్షణ్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్ లలో శానిటేషన్ పని నిర్వహణ నిమిత్తము సప్లై చేసినందుకు గాను వారికి రూ.16,80,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను అలాగే ఈ విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F1-101227/2020)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.105, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది&***
***స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.133, తేది.10-03-2025 నందు వాయిదా వేయడమైనది.)***

3/3- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు స్వచ్ఛత సర్వేక్షణ్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్లలో శానిటేషను పని నిర్వహణ నిమిత్తము 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతిపై నామినేషన్ ద్వారా రోజుకు రూ.400/- చెల్లించు పద్ధతి పై శ్రీమతి జి.ఉమ, కాంట్రాక్టర్ ద్వారా ఏడు రోజుల పాటు అనగా ది.04-01-2020 నుండి 10-01-2020 వరకు తీసుకొనుట జరిగినది. తదనుగుణముగా Rc.F1-101227/2020, dt.03-01-2020 ద్వారా వర్కు ఆర్డర్ కూడా ఇవ్వడము జరిగినది.

ఆ తదుపరి ఆఫీసు అవసరము దృష్ట్యా సదరు కాంట్రాక్టరు శ్రీమతి జి.ఉమ ద్వారా సదరు 150 పనివారలను మరియొక 21 రోజులపాటు అనగా ది.11-01-2020 నుండి 31-01-2020 వరకు కాంట్రాక్టు పద్ధతి కొనసాగించడం జరిగినది. మొత్తముగా సదరు కాంట్రాక్టరు శ్రీమతి జి.ఉమ 28 రోజుల పాటు అనగా ది.04-01-2020 నుండి 31-01-2020 వరకు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై సప్లై చేయడం జరిగినది.

కావున, సదరు కాంట్రాక్టర్ శ్రీమతి జి.ఉమ గారికి ది.04-01-2020 నుండి 31-01-2020 వరకు మొత్తము 28 రోజుల పాటు 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతిపై స్వచ్ఛతా సర్వేక్షణ్–2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్ లలో శానిటేషన్ పని నిర్వహణ నిమిత్తము సప్లై చేసినందుకు గాను వారికి రూ.16,80,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను అలాగే ఈ విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిపై చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F1-101226/2020)
***(స్థాయి సంఘం వారి తీర్మానము నెం.106, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది &***
***స్థాయి సంఘం వారి తీర్మానము నెం.134, తేది.10-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

4/4- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కృష్ణలంక, బాలాజీ నగర్ కర్మల భవనమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను ది.16-11-2024న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.30-01-2024న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసువారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Sri G.Srinivasa Rao, S/o. G.Appa Rao | 3,13,325/- | 3,12,000/- | **3,17,000/-** | 78,331/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | Sri Battu Mallikarjuna Rao, S/o.B.Lakshmi Narayana | 3,13,325/- | 3,13,000/- | **3,16,000/-** | 78,331/- | 2వ టెండరుదారుడు |

శ్రీ జి.శ్రీనివాస రావు, S/o.జి.అప్పారావు, టెండరుదారుడు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.3,17,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.3,675/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు.

కావున, పైన తెలిపిన విధముగా కృష్ణలంక, బాలాజీనగర్ కర్మల భవనమునకు సంవత్సరమునకు రూ.3,17,000/-లు మరియు సంవత్సరపు అద్దెపై అమలులో వున్న GST @ 18% అనగా రూ.57,060/-లు వెరశి రూ.3,74,060/-లను శ్రీ జి.శ్రీనివాసరావు, S/o.జి.అప్పారావు, టెండరుదారుడు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు

ఇచ్చుటకు గాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-119959/2024 – E.No.74545)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.108, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది&***
***స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.135, తేది.10-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

5/5- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కృష్ణలంక, అమెరికన్ హాస్పిటల్ దగ్గరలో గల కర్మల భవనమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను ది.16-11-2024న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.30-11-2024న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డు టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసువారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Sri G.Srinivasa Rao, S/o. G.Appa Rao | 5,99,985/- | 6,02,500/- | **6,05,000/-** | 1,49,996/- | హెచ్చుటెండ రుదారుడు |
| 2 | Sri Battu Mallikarjuna Rao, S/o.B.Lakshmi Narayana | 5,99,985/- | 6,03,000/- | **6,03,000/-** | 1,49,996/- | 2వ టెండరుదారు డు |

శ్రీ జి.శ్రీనివాస రావు, S/o.జి.అపారావు, టెండరుదారుడు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.6,05,000/- ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.5,015/- లు అదనముగా ఆఫర్ చేసియున్నారు.

కావున, పైన తెలిపిన విధముగా కృష్ణలంక, అమెరికన్ హాస్పిటల్ దగ్గరలో గల కర్మల భవనమునకు సంవత్సరమునకు రూ.6,05,000/-లు మరియు సంవత్సరపు అద్దెపై అమలులో వున్న GST @ 18% అనగా రూ.1,08,900/-లు వెరశి రూ.7,13,900/-లను శ్రీ జి.శ్రీనివాస రావు, S/o.జి.అప్పారావు, టెండరుదారుడు చెల్లించు పద్ధతిపై 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-119961/2024 – E.No.74548)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.109, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది &***
***స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.136, తేది.10-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

6/6- విజయవాడ నగరపాలక సంస్థ **మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము** నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ది.11-11-2024న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును జారీచేసి, ది.12-11-2024న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.26-11-2024వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో ఎస్టేట్

విభాగము నందు బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

**విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము:**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Malla Satyanarayana, S/o.M.Pichayya | 2,25,709/- | **15,50,555/-** | 8,96,000/- | 56,500/- | సీల్డు టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | Nemala Sanjeeva Rao, S/o N.Mahesh | 2,25,709/- | 7,00,000/- | **11,40,000/-** | 56,427/- | -- |
| 3 | Armaan Ahmed Shaik, S/o. Sk.Saleem | 2,25,709/- | 6,81,786/- | **11,39,000/-** | 56,427/- | -- |
| 4 | Pannuri Lingaiah, S/o P.Kotaiah | 2,25,709/- | 6,25,999/- | **10,21,000/-** | 56,430/- | -- |
| 5 | Gujjula Nagarjuna Reddy, S/o G.Anji Reddy | 2,25,709/- | 10,00,555/- | **10,20,000/-** | 56,500/- | -- |
| 6 | Gunaparthi Jagadeesh, S/o G.Ramu | 2,25,709/- | 2,99,999/- | **7,80,000/-** | 56,427/- | -- |
| 7 | ThokaMallikarjuna Rao, S/o T.Kondala Rao | 2,25,709/- | **5,00,200/-** | -- | 56,427/- | -- |
| 8 | Kuppili Durga Rao, S/o K.Kanaka Rao | 2,25,709/- | **5,00,001/-** | -- | 56,427/- | -- |
| 9 | Shaik Nagulmeera, S/o Sk.Jani | 2,25,709/- | **3,28,545/-** | -- | 57,000/- | -- |
| 10 | Yalla Srinu, S/o Y.Ramana | 2,25,709/- | **4,55,000/-** | -- | 56,427/- | -- |
| 11 | Teegala Venkata Ratna Kiran, S/o T Subba Rao | 2,25,709/- | **3,90,000/-** | -- | 56,427/- | -- |
| 12 | Gutru Siva Prasad, S/o G.Nageswara Rao | 2,25,709/- | **3,60,000/-** | -- | 56,427/- | -- |
| 13 | Payala Venkata Durgarao, P.Ranga Rao | 2,25,709/- | **4,10,000/-** | -- | 56,427/- | -- |
| 14 | Vennam Ratnarao, S/o V.Venkatramayya, | 2,25,709/- | **3,15,000/-** | -- | 56,662/- | బహిరంగ వేలము నందు పాల్గొనియుండలేదు. |

శ్రీ మల్ల సత్యనారాయణ, S/o. యం.పిచ్చయ్య గారు సీల్డ్ టెండరు నందు రూ.15,50,555/-లు హెచ్చు మొత్తము కోట్(Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.13,24,846/-లు అదనముగా ఉన్నది. శ్రీ మల్ల సత్యనారాయణ గారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము రూ.15,50,555/-లు ఆఫర్ చేసినందున, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.3,87,639/- (రూ.1,29,213/- X 3 నెలలు) లను సెక్యూరిటీ డిపాజిట్ మరియు మిగిలిన తొమ్మిది (9) నెలల మొత్తము ను చెక్ (cheque) రూపములో 9 చెక్కులు (Advance Cheques) ముందుగానే ఇచ్చిన తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ **మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము** నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ మల్ల సత్యనారాయణ, S/o. యం.పిచ్చయ్య గారికి ఒక సంవత్సర కాలముపాటు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109856/2022 – E.No.8677)

***(స్థాయి సంఘం వారి తీర్మానము నెం.131, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది &***
***స్థాయి సంఘం వారి తీర్మానము నెం.138, తేది.10-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

7/7- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్1-పరిధికి సమీపములోని జక్కంపూడి నందు UASBR టెక్నాలజీతో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలతో 20 MLD డ్రైనేజీ నీటి శుద్ధి కర్మాగారం (STP) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ చేయుట జరుగుచున్నది. ప్రస్తుతం సదరు ప్లాంట్ నిర్వహణను **M/s.S.G Envirotech, Kakinada**, వారితో నిబంధనల ప్రకారం నిర్వహించటం జరుగుతుంది. సదరు అగ్రిమెంట్ ప్రకారం ప్లాంట్ నిర్వహణ కాల పరిమితి ది. 28-02-2025 తో ముగియనున్నది.

ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల ప్రకారం వన్ టౌన్ ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలగకుండా, ఉండేందుకు UASBR సాంకేతికతతో జక్కంపూడిలో 20 MLD మురుగునీటి శుద్ధి కర్మాగారం (STP) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు కెమిస్ట్, స్కిల్డ్ ఎలక్ట్రీషియన్, ఆపరేటర్లు & హెల్పర్ / మజ్దూర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ల్యాబ్ కెమికల్ టెస్టులు తో సహా అవసరమైన సిబ్బందితో కొనసాగించవలసియున్నది. మరియు రోజువారీ ల్యాబ్ కెమికల్ టెస్ట్లు నిర్వహించడానికి రసాయనాలు, ఇన్స్ట్రుమెంటేషన్ పరికరాల మరమ్మత్తులు మరియు నిర్వహణ కోసం కేబుల్స్, కెపాసిటర్‌లు, ఫ్యూజులు మరియు ఇతర సామగ్రి, పాలీ ఎలక్ట్రోలైట్ మెటీరియల్ ఖర్చుతో పాటు వ్యర్థ పదార్థాలు, గ్రిట్ మరియు స్లడ్జ్ రవాణా కోసం అద్దెకు వాహనములు మొదలగు వాటితో నిర్వహించబడుచున్నది. కావున అగ్రిమెంట్ ప్రకారం ప్లాంట్ నిర్వహణ ది.28-02-2025 తో ముగుస్తున్నందున ప్రజల అవసరముల దృష్ట్యా ఒక సంవత్సర కాలం పాటు ప్లాంట్ నిర్వహణ కొరకు అంచనాలు తయారు చేయబడినవి.

కావున, "జక్కంపూడి నందలి 20 MLD మురుగునీటి శుద్ధి ప్లాంటు (STP) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ 12 నెలల కాల వ్యవధి (అనగా ది.01-03-2025 నుండి 28-02-2026 వరకు)" తయారు చేసిన అంచనా మొత్తము రూ.43,24,000/- లకు పరిపాలన ముంజూరు కొరకు మరియు ఈ పనికి అగు ఖర్చును 2024-2025 బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫామ్ నుండి టెండరు పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ముందుంచడమైనది.

(Rc.E3-101141/2025)

***(స్థాయి సంఘం వారి తీర్మానము నెం.170, తేది.10-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

8/8- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-3 ప్రాంతం లోని వెటర్నరీ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో 1 No. 60 HP, 2 Nos. 40 HP మరియు 2 Nos. 20 HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్ - క్లాగ్ సబ్ మెర్సిబుల్ మురుగునీటి పంపు సెట్లను 2010 సం.లో ఏర్పాటు చేసినారు. ఈ పంపు సెట్లు చాలా పాతవి అవడం వలన తరచుగా మరమ్మత్తులకు గురి

అగుట వలన నిర్వహణ కష్టతరం అగుచున్నది. అలాగే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగముగా పరివాహక ప్రాంత గృహాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. గుణదల చర్చి, గంగిరెద్దుల దిబ్బ ప్రాంతం, ESI హాస్పటల్ ప్రాంతం, లూర్దు నగర్, లయోలా కళాశాల వెనుక వైపు, NTR కాలనీ మరియు వెటర్నరీ కాలనీ ప్రాంతాలు మొదలైన ఏరియాలు అన్నీ వెటర్నరీ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకు వచ్చును.

దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం వెటర్నరీ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో పాత మోటార్ల స్థానం లో క్రొత్త మోటార్లను 1 No. 80 HP, 2 Nos. 60 HP నాన్ క్లాగ్ సబ్ మెర్సిబుల్ మురుగునీటి పంపు సెట్లను ప్రస్తుత SSR ఆధారం గా NAC @ 0.1% GST @ 18% QC ఛార్జీలు @ 0.181% మరియు QC @ 18% పై GST కలుపుకొని తయారు చేసిన అంచనాలు రూ.49,20,000/-లు తయారు చేసిన అంచనాల మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E3-105543/2025)

9/9- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-3 ప్రాంతం లోని విజయనగర్ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో 1 No. 80 HP, 2 Nos. 40 HP మరియు 2 Nos. 15 HP నాన్ - క్లాగ్ సబ్ మెర్సిబుల్ మురుగునీటి పంపు సెట్లను 2005 సం.లో ఏర్పాటు చేసినారు. ఈ పంపు సెట్లు చాలా పాతవి అవడం వలన, తరచుగా మరమ్మత్తులకు గురి అగుట వలన నిర్వహణ కష్టతరం అగుచున్నది. అలాగే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగముగా పరివాహక ప్రాంత గృహాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. K.P.నగర్, P&T కాలనీ, టీచర్స్ కాలనీ, NASR నగర్, న్యూ పోస్టల్ కాలనీ, రతక్ కాలనీ, NTR సర్కిల్ మరియు పంట కాలువ రోడ్డు ప్రాంతాలు మొదలైన ఏరియాలు అన్నీ విజయ నగర్ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకు వచ్చును.

దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విజయనగర్ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో పాత మోటార్ల స్థానం లో క్రొత్త మోటార్లను 1 No. 80 HP, 2 Nos. 60 HP నాన్ క్లాగ్ సబ్ మెర్సిబుల్ పంపు సెట్ల ఏర్పాటుకు ప్రస్తుత SSR ఆధారం గా NAC @ 0.1% GST @ 18% QC ఛార్జీలు @ 0.181% మరియు QC @ 18% పై GST కలుపుకొని తయారు చేసిన అంచనాలు రూ.49,80,000/- తయారు చేసిన అంచనాల మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E3-105541/2025)

10/10- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 43వ డివిజన్ నందు ఉన్న వాసవి ట్రాన్స్పోర్టు ఆఫీసు రోడ్డు ను బి.టి రోడ్ నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.49,25,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు ఉన్న ట్రాన్స్పోర్ట్ ఆఫీసు రోడ్డును బి.టి రోడ్డు నిర్మించుట<br>రోడ్డు పొడవు : 510.00mt<br>వెడల్పు : 6.00mt | 49.25 |
| | మొత్తము | 49.25 |

అంచనా విలువ రూ.49,25,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-105131/2025)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 45వ డివిజన్ నందు గల SKT West Meadows Apartment కు వెళ్ళే దారిలో కచ్చా రోడ్డు కలదు. ఆ రోడ్డు నందు BT రోడ్డు నిర్మించవలసినదిగా డివిజన్ కార్పొరేటర్ కోరియున్నారు. ఆ వీధిలో రోడ్డు మరియు సైడు కాలువలు లేనందున వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని మరియు మురుగునీరు వెళ్ళే మార్గములోనే నిలిచిపోతుందని, దోమల బెడద ఎక్కువ అవుతుందని సదరు వీధి ప్రజలు రోడ్డు మరియు సైడు కాలువలు నిర్మించవలసినదిగా అర్జీ పెట్టుకున్నారు. అర్జీని పరిశీలించి ఉన్నతాధికారులు సదరు రోడ్డు నందు BT రోడ్డు మరియు సైడు కాలువలు నిర్మించవలసినదిగా ఆదేశించి యున్నారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.43,23,000/-లు వచ్చి యున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 45వ డివిజన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు SKT West Meadows Apartment నందు BT రోడ్డు మరియు డ్రైన్స్ నిర్మించుట గురించి.<br>రోడ్డు పొడవు: 250.00mt | 43.23 |
| | మొత్తము | 43.23 |

అంచనా విలువ రూ.43,23,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-104356/2025)

12/12- విజయవాడ నగరపాలక సంస్థ 56వ డివిజన్ నందు UGD over flow అయి మురికి నీరు రోడ్డు మీద ప్రవహించి అక్కడ పాదచారులకు ఇబ్బంది కలిగిస్తుందని గౌ. కార్పొరేటర్ గారు తెలియజేసి యున్నారు.

సదరు సమస్యను పరిష్కరించటానికి UGD ని ప్రతి రోజూ డీ-సిల్టింగ్ చేయించినప్పటికీ కొద్ది రోజులలోనే సిల్ట్ పేరుకుపోయి రోడ్డు మీదకు over flow అగుచున్నది. కావున, ఉన్నతాధికారులు సమస్య శాశ్వత పరిష్కారమునకు రైడర్ లైన్ ను నిర్మించవలెనని ఆదేశించి యున్నారు. సదరు ఆదేశముల మేరకు అంచనాలు తయారు చేయగా రూ.49.95 లక్షలుగా వచ్చి యున్నది.

సదరు మొత్తము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి అనుమతి కోరుచూ మరియు టెండరు ప్రక్రియ ద్వారా పనులు పూర్తి చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కొరకు ఉంచడమైనది.
(Rc.E6-104406/2025)

13/13- - విజయవాడ నగరపాలక సంస్థ నందు 55వ వార్డులో రైల్వే స్థలంలో గల HP ఆయిల్ స్టోర్స్ వద్ద గల RCC పైప్ డ్రైన్ బ్లాక్ అయి రైల్వే అప్ యార్డ్ కాలనీ నందు నీళ్ళు నిలిచిపోయి దుర్గంధ భరితముగా ఉండి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది. అందు నిమిత్తము రైల్వే అధికారుల సహాయముతో RCC పైప్ లైన్ కల్వర్టు పగులగొట్టి అందులో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించి అప్ యార్డ్ కాలనీ లో నిలిచిపోయి ఉన్న మురికి నీరును డ్రైన్ ద్వారా మరలించడం జరిగింది. కావున సదరు సమస్య పునరావృతం కాకుండా ఉండడానికై ఉన్నతాధికారులు మరియు రైల్వే అధికారులు ఉమ్మడి తనిఖీ చేసి RCC డ్రైన్ ను నిర్మించి కవర్ స్లాబ్ వేసి ప్రతి సంవత్సరము సిల్ట్ తీయుటకు మరియు మెయిన్టెనెన్స్ కొరకు క్వారీ రబ్బీష్ (చట్రు) రోడ్డు వేయవలసినదిగా ఆదేశించినారు. కావున, సదరు అధికారుల

ఆదేశముల మేరకు RCC డ్రైన్, కవర్ స్లాబ్స్ మరియు చట్రు రోడ్డుకు SSR 2024-25 రేట్ల ప్రకారం అంచనాలు తయారు చేయగా రూ.31.75 లక్షలుగా వచ్చి యున్నది.

సదరు మొత్తము రైల్వే వారి పర్మిషన్ అనంతరం HP ఆయిల్ స్టోర్స్ నందు స్లాబ్స్ మరియు చట్రు రోడ్డు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనల నిమిత్తము తయారు చేయగా అంచనాల మొత్తము రూ.31,75,000/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2024-2025 బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫామ్ నుండి టెండరు పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-103692/2025)

14/14- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 56వ డివిజన్ నందు Assessment No.1073031530 గల మంచినీటి కుళాయికు సంబంధించి ఒక కుళాయి కనెక్షన్ మీద వాటర్ నాన్ మీటర్ టాప్ పన్ను మరియు వాటర్ మీటర్ టాప్ పన్ను రెండు పన్నులు వస్తున్నాయి అని, వాటర్ నాన్ మీటర్ టాప్ పన్ను రద్దు చేయమని అర్జీదారుడు అర్జీ ద్వారా తెలియపరిచినారు. సదరు అర్జీదారుని యొక్క అర్జీ మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ ఒకటి మాత్రమే ఉన్నదని గుర్తించుట జరిగినది.

వారు వాటర్ మీటర్ టాప్ పన్ను ప్రతి సంవత్సరం కడుతున్నారు .అయితే 2014 నుంచి వాటర్ నాన్ మీటర్ టాప్ పన్ను కూడా వచ్చుచున్నది, దీన్ని ఆన్లైన్లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలుపడుతుంది .సదరు వివరములు ఈ క్రింద పట్టికలో తెలియచేయటమైనది.

| S. No. | Division No. | Name and Address of the Petitioner | Assessment No. | Water - Metered HSC No. | Water – Non-Metered HSC No. | Year from which Water – Non-Metered tax is being received | Pending Water Tax Dues in Rs. (as on today) | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 56 | Chenchu Srinivasarao D.No: 19-14/1-197, Old Rajarajeswaripeta Main Road, Vijayawada. | 1073031530 | 21 DA/1 | 1073108051 | 2014 | 75,492 | On one Water tap Connection both water meter and non-metered taxes are levied in Demand notice |

కావున Assessment No.1073031530 గల మంచినీటి కుళాయికు సంబంధించి ఒక కుళాయి కనెక్షన్ మాత్రమే ఉన్నందున నాన్ వాటర్ మీటర్ టాప్ పన్ను రద్దు పరిచి ఆన్లైన్ నందు తొలగించుటకు CDMA వారికి లేఖ పంపుటకు అనుమతి కోరుచూ ప్రియాంబుల్ సమర్పించడమైనది.
(Rc.E6-103760/2025)

15/15- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 56వ డివిజన్ లో పాత రాజరాజేశ్వరీ పేట మెయిన్ రోడ్డు నందు మహంకాళమ్మ గుడి రోడ్డు జంక్షన్ నుండి రైల్వే గేటు వరకు రెండు ప్రక్కలా రోడ్డు ప్లేవర్ బ్లాక్స్ మరియు డ్రైన్స్ రిపేర్స్ చేయవలసినదిగా 56వ డివిజన్ కార్పొరేటర్ గారు కోరగా ఉన్నతాధికారులు పరిశీలించి అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.48,23,000/-లు వచ్చి యున్నది.

| Sl.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 56వ డివిజన్ లో పాత రాజరాజేశ్వరీ పేట మెయిన్ రోడ్డు నందు మహంకాళమ్మ గుడి జంక్షన్ నుండి రైల్వే గేటు వరకు రెండు ప్రక్కలా ప్లేవర్ బ్లాక్స్ మరియు డ్రైన్స్ రిపేర్స్ చేయుట. | 48.23 |
| | మొత్తము | 48.23 |

అంచనా విలువ రూ.48,23,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-101407/2025)

16/16- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హెడ్ వాటర్ వర్క్స్ నందు HDPE స్పైరల్ సింగిల్ స్టేజ్ స్క్రబ్బర్ సిస్టమ్, ఎమర్జెన్సీ లైఫ్ బ్రీతింగ్ డివైస్, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా నిర్వహించడానికి క్లోరిన్ ఎస్కేప్ BA సెట్ మరియు సెన్సార్ ను హెడ్ వాటర్ వర్క్స్లో ప్లాంట్ల వద్ద భద్రతా ప్రయోజనం కోసం ఏర్పాటు చేయుట కొరకు ముందుచటమైనది.

ఇటీవల ఫ్యాక్టరీల శాఖ అధికారుల తనిఖీ మరియు సూచనల మేరకు, హెడ్ వాటర్ వర్క్స్ కాంపౌండ్ లో లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సిలిండర్ల నిర్వహణ కోసం సిఫార్సులను సూచించడం జరిగియున్నది. ఫ్యాక్టరీల శాఖ అధికారుల సూచనల మేరకు క్లోరిన్ గ్యాస్ లీకేజీ విషయములో ప్రమాదాన్ని అరికట్టడం కొరకు క్లోరిన్ స్క్రబ్బింగ్ నిర్మాణము ఏర్పాట్లతో సమర్ధవంతమైన ఎగ్జాస్ట్ సిస్టమ్ ను ఏర్పాటు చేయవలసి యున్నది. అందువలన భద్రతా ప్రయోజనాల దృష్ట్యా ఫ్యాక్టరీల శాఖ అధికారుల సిఫార్సులను అమలు చేయటానికి HDPE స్పైరల్ సింగిల్ స్టేజ్ స్క్రబ్బర్ సిస్టమ్, క్లోరిన్ గ్యాస్ లీకేజీ సెన్సార్ డిటెక్టర్లు '0' (జీరో) నుండి '10' కిలోల రేంజ్ కలిగిన క్లోరినేషన్ పరికరాలను ప్లాంట్ల వద్ద అనగా 5 MGD (కొత్త), 5 MGD (పాత), 8 MGD, 11 MGD & 16 MGD ఏర్పాటుకు ఎమర్జెన్సీ లైఫ్ బ్రీతింగ్ డివైస్ మరియు క్లోరిన్ ఎస్కేప్ BA సెట్లను హెడ్ వాటర్ వర్క్స్ లో క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు మొదలైన వాటిని సురక్షితంగా నిర్వహించటానికి పైన పేర్కొన్న క్లోరినేటర్ శ్రేణి పరికరాలను ఏర్పాటు చేయవలసి యున్నది.

సదరు వాటర్ వర్క్స్ నందు HDPE స్పైరల్ సింగిల్ స్టేజ్ స్క్రబ్బర్ సిస్టమ్, ఎమెర్జెన్సీ లైఫ్ బ్రీతింగ్ డివైస్, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా నిర్వహించడానికి క్లోరినేటర్ శ్రేణి పరికరాలను ఏర్పాటు పనులు చేయుట నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.40,10,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2024-2025 బడ్జెట్ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫామ్ నుండి టెండరు పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ముందుంచటమైనది.
(Rc.E6-103641/2025)

17/17- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో 64వ డివిజన్ KK అపార్ట్మెంట్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ఆదేశించడమైనది.

పైన పేర్కొనబడిన ప్రహరీ గోడ నిర్మాణము కొరకు ప్రతిపాదనను రూ.34.88 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Compound wall for vacant site opposite KK Apartments at Ward No.64 in Circle-II area. | 34.88 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.34.88 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారిని కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-106219/2025)

18/18- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో 36వ డివిజన్ హనుమాన్ పేట నందు గల గోరా పార్కు అభివృద్ధి చేయవలసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించడమైనది.

పైన పేర్కొనబడిన పార్కు అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.38.92 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing MS Grills to compound wall, Paintings and Repairs to Gora park in Circle-II area. | 38.92 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.38.92 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారిని కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-106220/2025)

19/19- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో 37వ డివిజన్ నందు రాజీవ్ గాంధీ పార్కు నందు నీటి నిల్వను నివారించటానికి, పార్కు శుభ్రతను మెరుగుపరచడానికి మరియు మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచుటకు అంతర్గత డ్రైన్ ఏర్పాటు చేయాలని సూచనలు ఇచ్చారు.

పైన పేర్కొనబడిన పని కొరకు ప్రతిపాదనను రూ.43.80 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Development of Internal drains in Rajiv Gandhi Park in Circle-I area. | 43.80 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.43.80 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారిని కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-106223/2025)

20/20- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో 62వ డివిజన్ 270 సచివాలయం పరిధిలో గల పార్కును అభివృద్ధి చేయవలసినదిగా గౌ. సెంట్రల్ నియోజక వర్గ శాసన సభ్యులు కోరడమైనది.

పైన పేర్కొనబడిన పార్కు అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.31.16 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Development of Park near 270 Sachivaalayam at Ward No.62 in Circle-II area. | 31.16 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.31.16 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III(Parks)-106221/2025)

21/21- లేటు శ్రీ బండారు పవన్ కుమార్ సర్కిల్-3 పరిధిలోని AE-2 ఎలక్ట్రికల్ సెక్షన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కరుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగము చేయుచూ ది.04-12-2024న మరణించినందున గవర్నమెంటు ఆర్డర్ Ms.No.25, తేది.18-02-2019 ప్రకారము భార్య అయిన శ్రీమతి బండారు యమునా రాణి గారికి రూ.2.00 లక్షలు ఎక్స్-గ్రేషియా ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E3-120818/2024)

22/22- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 45వ డివిజన్ లో లక్ష్మీనగర్ క్రాస్ రోడ్స్ నందు కాలువలు మరియు BT రోడ్డు నిర్మించవలసిందిగా గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశించినారు. కావున, అధికారుల ఆదేశముల ప్రకారం సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారం తయారు చేయగా రూ.49,67,000/-లు వచ్చియున్నది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | సర్కిల్ 1 –పరిధిలోని 45వ డివిజన్ లో లక్ష్మీ నగర్ క్రాస్ రోడ్ నందు కాలువలు మరియు BT రోడ్డు నిర్మాణము గురించి.<br>రోడ్డు పొడవు : 405.00mts<br>కాలువల పొడవు : 255.00mts | 49.67 |
| | మొత్తము | 49.67 |

అంచనా విలువ రూ.49,67,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-105563/2025)

23/23- విజయవాడ నగరపాలకసంస్థ సర్కిల్-1 పరిధిలోని 52వ డివిజన్ లో గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు గౌరవ 52వడివిజన్ కార్పొరేటర్ గారు వార్డు పర్యటనలో పోతిన అప్పన్నవీధి నుండి కాంచనపల్లి వారి వీధి వరకు మంచినీటి పైపు లైన్ వేయవలసినదిగా ఆదేశించారు. కావున అధికారుల ఆదేశముల ప్రకారం సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారం తయారు చేయగా రూ.32,36,000/-లు వచ్చియున్నది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 52వ డివిజన్ లోని పోతిన అప్పన్నవీధి నుండి కాంచనపల్లి వారి వీధి వరకు మంచినీటి పైప్ లైన్ వేయుట గురించి<br>పైప్ లైన్ పొడవు – 510 Mts. | 32.36 |
| | మొత్తము | 32.36 |

అంచనా విలువ రూ.32,36,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-105097/2025)

24/24- విజయవాడ నగరపాలకసంస్థ సర్కిల్-1 పరిధిలోని AE-2 విభాగము నందు శ్రీ ఇజ్జగాని లక్ష్మణ రావు అను APCOS ఉద్యోగి వాల్వ్ ఆపరేటర్ గా పని చేయుచూ ది.08-01-2025న అనారోగ్యము వలన ఎమెర్జెన్సీ విజయ హాస్పటల్ నందు మరణించినందున గవర్నమెంటు ఆర్డర్ Ms.No.25, తేది.18-02-2019 ప్రకారము భార్య అయిన శ్రీమతి ఇజ్జగాని వీర కుమారి గారికి రూ.2.00 లక్షలు ఎక్స్-గ్రేషియా చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.E6-105517/2025)

25/25- భారత ప్రభుత్వము వారు చేపట్టిన అమృత్ పధకము సదరు పట్టణ స్థానిక సంస్థలు (ULBs) నందు అమలు చేయుటకు APUFIDC వారు CMMU క్రింద శ్రీ బి.చిరంజీవి ని (UIE) విజయవాడ నగరపాలక సంస్థ నందు Roc.No.210/AMRUT/APUFIDC/2016, Dt.03-03-2016 చే మిషన్ కాలము 2020 వరకు ప్రతి సంవత్సరము పొడిగించడం పై నియమించుట జరిగినది.

పై నియామకమును అనుసరించి 2016 నుండి శ్రీ బి.చిరంజీవి విజయవాడ నగరపాలక సంస్థ నందు అమృత్ 1.0, కృష్ణా పుష్కరాలు – 2016, స్కాచ్ అవార్డులు, పార్కులు మరియు స్మశానాల అభివృద్ధి, RFP లకు పత్రములు తయారు చేయుట, విశ్లేషణలు, క్లైమేట్ స్మార్ట్ సిటీస్ అసెస్మెంట్ ఫ్రేమ్ వర్క్, స్వచ్ఛ భారత్ మిషన్, Ease of living Index వంటి కార్యక్రమములకు పని చేసి యున్నారు మరియు ప్రస్తుతము అమృత్ 2.0, 15th ఫైనాన్స్ గ్రాంట్ వర్క్స్ వంటి అనేక ప్రాజెక్ట్స్ సహకారము చేయుటకు గాను AMRUT CMMU & VMC Projects PMU నందు పని చేస్తున్నారు. వారి యొక్క కాంట్రాక్టు కాల పరిమితి VMC తో 30-04-2025 కి ముగుస్తుంది.

అమృత్ 2.0 పధకమును FY 2025-26 సంవత్సరము వరకు భారత ప్రభుత్వము వారు నిర్దేశించిన కారణమున మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు G.O.Rt.No.93, dt.25-02-2022న MA&UD విభాగం ద్వారా అందించిన మార్గదర్శకాల ప్రకారం, సిటీ మిషన్ మేనేజ్మెంట్ యూనిట్ (CMMU) లో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్పర్ట్ ను ULB ద్వారా నియమించవలసినదిగా తెలిపియున్నారు. కావున విజయవాడ నగరపాలక సంస్థలో జరుగు వేర్వేరు ప్రాజెక్టుల మీద అవగాహన మరియు అనుభవము ఉన్న కారణమున అవసరము దృష్ట్యా వారి కాలపరిమితిని మరో సంవత్సరము వరకు శ్రీ బి.చిరంజీవి యొక్క కాల పరిమితి పొడిగించుటకు మరియు పొడిగించిన కాలమునకు నెలకు రూ.85,000/-లు చొప్పున సంవత్సరమునకు రూ.10,20,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు ఆమోదము నిమిత్తము స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

కావున, శ్రీ బి.చిరంజీవి యొక్క పని కాల పరిమితిని మరో సంవత్సరము అనగా ది.01-05-2025 నుండి 30-04-2026 వరకు పెంచు విషయము ఆమోదము నిమిత్తము స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.CE-127370/2019)

26/26- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న 13వ డివిజన్ రామాయణపు వారి వీధి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పాత లైన్ మొత్తం పాడైపోయినది మరియు మ్యాన్ హోల్స్ పొంగుచున్నవి. దీనివలన నివాసితులు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. దీనికి పరిష్కారంగా రామాయణపు వారి వీధి Dr.No.73-5-10 నుండి తోట వారి వీధి 4వ క్రాస్ రోడ్డు Electrical Pole No.13/55/106 వరకు నూతనముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ క్షేత్ర పరిశీలనలో స్థానిక కార్పొరేటర్ గారితో కలిసి VMC కమీషనరు గారు పరిశీలించి, అంచనాలు తయారు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున, సదరు ఆదేశానుసారం నూతనముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేయు పనికి SSR 2024-25 రేట్ల ప్రకారము అంచనాలు తయారు చేయగా రూ.36.20 లక్షలు వచ్చి యున్నది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Upgradation of Sewer pipe lines and house service connections in Ramayanapu vari street from Dr.No.73-5-10 Thota vari street 4th Cross Road Ele.Pole No.13/55/106 in 13th Division, Works Division-III. | 36.20 |
| | Total | 36.20 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.36,20,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e-procurement పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రియాంబుల్ స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.EE-III-105186/2025)

27/27- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న 13వ డివిజన్ న్యూ RTC కాలనీ మెయిన్ రోడ్డు మొత్తము పాడైపోయినది. దీనివలన నివాసితులు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. దీనికి పరిష్కారంగా న్యూ RTC కాలనీ మెయిన్ రోడ్డు నూతనముగా సిమెంట్ రోడ్డు వేయుటకు క్షేత్ర పరిశీలనలో స్థానిక కార్పొరేటర్ గారితో కలిసి VMC కమీషనరు గారు పరిశీలించి, అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున, సదరు ఆదేశానుసారం సిమెంట్ రోడ్డు వేయు పనికి SSR 2024-25 రేట్ల ప్రకారము అంచనాలు తయారు చేయగా రూ.43.72 లక్షలు వచ్చి యున్నది.

| SL.No. | Name of the work | Estimated Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing CC Road in New RTC Colony Main road in 13th Division Works Division-III. | 43.72 |
| | Total | 43.72 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.43,72,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e-procurement పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రియాంబుల్ స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.EE-III-105184/2025)

